
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం 16, మే 2024




## కోరం పుల్లయ్య దశదినకర్మలకు హాజరైన మంత్రి తుమ్మల



3 లో..

# చెరువు చదును పేరుతో
# స్థానికులకు చెరుపు

2 లో..

- మైనింగ్ శాఖ అనుమతులు లేకుండా తవ్వకాలు
- పట్టించుకోని అధికారులు
- దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న ప్రజలు
- కూతవేటు దూరంలో తవ్వకాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు.
- విష జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందంటున్న స్థానికులు



చర్ల, సూర్య ( మేజర్ న్యూస్)- అనుమతులు లేకుండా మట్టి ఇసుక గ్రావెల్ రవాణా చేయాలనుకుంటే చర్ల మండలానికి రావచ్చు. కారణమేమంటే ఈ మండల పరిధిలో ఇటువంటి అక్రమాలు ఎన్ని చేసినా అధికారులు ఉదాసీనంగా ఉంటారు. ఈ మధ్యకాలంలో మండల పరిధిలో అభివృద్ధి పనుల పేరు చెప్పి, పట్టా భూములను చదును చేస్తున్నామని చెప్పి సంబంధిత శాఖల నుండి ఎటువంటి అనుమతి లేకుండా విచ్చలవిడిగా మట్టి,కంకర,ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. మండల పరిధిలోని లక్ష్మీ కాలనీ పంచాయతీలోని దేవానగరం గుట్టలు,జంగాలపల్లి గ్రామంలోని నివాస స్థలాల వెనుక ఉన్న గుట్ట, సింగసముద్రం, సుబ్బంపేట గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భూములు ఈ అక్రమ రవాణాకు అడ్డాలుగా మారాయి.

## దమ్మపేట మండలంలో అకాల వర్షాలు..

### అతలకుతలం అవుతున్న రైతన్నలు..



2 లో..

దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్) – మండలంలో గత రెండురోజులనుండి హఠాత్తుగా సాయంత్రం సమయంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అరుగలం శ్రమించి పండించిన పంట చేతికి వచ్చిన రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. మండల పరిధిలోని ముఖ్యపంటలైన వారి, శనగ, జీడీ, మామిడి, రైతులు లబో దిబో మంటున్నారు. కాల క్రమేణ జరగలసిన మార్పులకు అతీతంగా జరగడంతో ముఖ్యంగా వారి, శనగ, మామిడి, అత్యధికంగా నష్టపోయారు. ముఖ్యంగా మామిడి విషయానికి వస్తే మరో పది పదిహేను రోజులలో మొదలవుతాయి అనుకునే సమయంలో ఈ వర్షాలు రైతుల నడ్డి విరిసాయి.

## కన్నుల పండుగగా వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం



4 లో..

# ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్న పట్టించుకోరా?

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- ఆక్రమణలకు గురవుతున్న కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ భూమిని,ఆ పరిసరాల్లోని ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని 117 సర్వేనెంబర్ లో గల సాయి నగర్ కాలనీలోని కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ భూమి అన్యాక్రాంతమవుతుందని, ఈ భూమిని కాపాడాలని కోరుతూ మాస్ లైన్ పార్టీ తరఫున బుధవారం చర్ల తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు.



2 లో..

# చెరువు చదును పేరుతో స్థానికులకు చెరుపు





ఇవి కాక మండలంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఏకలవ్య పాఠశాల పేరు చెప్పి రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారు. ఇవన్నీ జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తున్నారు. స్థానికులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే అడపాదడపా ఒకటి రెండు ట్రాక్టర్లను తీసుకువచ్చి తూతూ మంత్రంగా జరిమానా విధించి వదిలేస్తున్నారు. అధికారులకు తెలిసిన పట్టించుకోరు అనే ఉద్దేశంతో ఈ అక్రమ రవాణా పెచ్చు మీరుతోంది.

**–చెరువుల చదును పేరుతో స్థానికులకు చెరుపు**

చర్ల మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ వెనుక ఉన్న చెరువులో గత మూడు నాలుగు రోజుల నుండి మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖ, నీటిపారుదల శాఖల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా భారీ యంత్రాలతో మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. ఈ తవ్వకాలతో పాటు అదే చెరువు సరిహద్దులో సూపర్ బజార్ ఏరియా నుండి ఆయిల్ బంక్ ఏరియా వరకు గృహా సముదాయాల వెనుక భాగంలో పెద్ద కాలువను తీశారు. ఈ కాలువ నుండి దుర్వాసన వస్తుందని, కాలువలో నిలువ ఉన్న నీటి వల్ల దోమలు వృద్ధి చెందుతాయని స్థానికులు అంటున్నారు. పట్టా భూమిలోనైనా మట్టి తవ్వకాలు చేపట్టాలంటే మైనింగ్ శాఖ అనుమతి తప్పనిసరి. కానీ ఈ చెరువులో తవ్వకాలకు మైనింగ్ శాఖ అనుమతులు లేవని సమాచారం. ఈ చెరువు బ్రిటిష్ కాలం నాటిదని, ఆ కాలంలో పశువులు నీరు తాగడానికి ఆ చెరువును ఉపయోగించే వారని ఈ చెరువుకు సెటిల్మెంట్ పట్టా చేయడం కుదరదని 70 సంవత్సరాల వయసు పైబడిన స్థానికులు చెబుతున్నారు. కానీ ఈ మధ్యకాలంలోనే చెరువు భూమి సెటిల్మెంట్ పట్టా అయినట్లుగా సమాచారం. సొంత భూమి అయినా, ప్రభుత్వ భూమి అయినా ఆ ప్రదేశంలో ఏ పని చేపట్టాలన్నా ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు ఎటువంటి ఆటంకం, ఇబ్బందులు కలగకుండా పని చేసుకోవాల్సి ఉండగా విచ్చలవిడిగా కాలువలు తవ్వేసి ప్రజలను ఇబ్బందులు పెడితే ఎలా అని ఆయిల్ బంక్ ఏరియా, సూపర్ బజార్ ఏరియా,గొల్లకట్ట ప్రజలు మండిపడుతున్నారు. చర్ల మండలంలో గత రెండు నెలలుగా డెంగ్యూ, మలేరియా,చికున్ గున్యా వ్యాధులతో ఇబ్బంది పడుతున్న విషయం పాఠకులకు విదితమే. ఈ నేపథ్యంలో ఇలా విచ్చలవిడిగా కాలువలు తవ్వేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడడమేమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయమై బుధవారం చర్ల తహసిల్దార్ శ్రీనివాస్ కు స్థానికులు కొందరు ఫిర్యాదు చేసి వినతి పత్రం సమర్పించారు. విచారణ జరిపి తగు చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.

## దమ్మపేట మండలంలో అకాల వర్షాలు..

ఈ సీజన్లో ప్రసిద్ధి ఊరగాయ.. ప్రతి ఇంటిలో నిలువ ఉండే ఈ ఘాటు తెలుగు శాఖ హారం అత్యంత ప్రియమైనది ఇటువంటి రోజులలో ఈ అకాల వర్షాల వలన ఇటు రైతులు అటు ప్రజలు రెంటికి రేవాడిలా అయ్యారు. ఇటువంటి అకాల పరిణామాలు మరలా జరిగే అవకాశం ఉన్నా సంబంధిత అధికారులు రైతులకు ప్రజలకు సరి అయిన సలహాలు సూచనలు ఇవ్వడంలో విఫలం అయ్యారని చర్చించుకుంటున్నారు ఆకాశాన్ని చూసుకుంటూ ఆధారపడే ప్రతి రైతు ను సంబంధిత అధికారులు నష్ట పరిధి నీ పరిశీంచాలని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్న పట్టించుకోరా?

ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి కొండా.చరణ్ మాట్లాడుతూ ఆలయ భూములను, ఆ పరిసర ప్రాంతంలోని ప్రభుత్వ భూమిని కొందరు అత్యాశపరులు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని,కబ్జాదారులకు చర్ల మేజర్ గ్రామపంచాయతీ అధికారులు అండ దండలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే అడ్డుకోవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఎందుకు ఉంటున్నారని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ నుండి ఇంటి పన్ను ఇవ్వాలన్నా, కరెంట్ మీటర్ కు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాలన్నా గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో ఆ ఇంటిని పరిశీలించి సంబంధిత పత్రాలు సరిగా ఉంటేనే ఇవ్వవలసి ఉండగా గ్రామపంచాయతీ అధికారులు అక్రమార్కులు ఇచ్చే అమ్యామ్యాలకు కక్కుర్తి పడి క్షేత్రస్థాయిలో పరిశీలించకుండానే తమ కార్యాలయాల్లో కూర్చొని నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. మండల కేంద్రంలో సొంత ఇల్లు లేని నిరుపేదలు ఎందరో ఉన్నా వారిని పట్టించుకోకుండా అధికారులకు నచ్చిన వారికి, లంచాలు ముట్ట చెప్పే వారికే ఇంటి నిర్మాణాలు చేపట్టడానికి అనుమతులు ఇస్తున్నారన్నారు. ప్రభుత్వ భూములను కాపాడవలసిన అధికారులే ఆ భూములను పందేరం చేస్తుంటే భవిష్యత్తులో పేదవాడికి నిలువ నీడ కూడా లేకుండా పోతుందని అన్నారు. ప్రభుత్వ భూములలో ఇంటి నిర్మాణానికై నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లను ఇవ్వడం పంచాయతీ వారు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ మండల నాయకులు కొండా.కౌశిక్ చెన్నం.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.పీ గ్యాస్ వినియోగదారులు ఈ-కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి

**– హెచ్.పీ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ మేనేజర్ లక్ష్మి నారాయణ**

పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్) – కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వ రంగ సంస్థ హెచ్పిసిఎల్ ఆదేశాల ప్రకారం ప్రతీ హెచ్.పీ గ్యాస్ వినియోగదారులు ఈ–కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ మేనేజర్ లక్ష్మి నారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్యాస్ వినియోగ దారుడు ఈకేవైసీ తప్పనిసరిగా గ్యాస్ ఇచ్చే డెలివేరి బాయ్‌తో చేయించుకోవాలని, అక్కడ ఏమైనా ఇబ్బంది ఏర్పడినచో గ్యాస్ ఆఫీసుకు వచ్చినచో చేయబడునని పేర్కొన్నారు. అదేవిధంగా మీ ఇంటికి మా ఆఫీస్ నుండి మెకానిక్ లేదా మీకు గ్యాస్ ఇచ్చే డెలివరీ బాయ్ భద్రతా తనిఖీ (సేఫ్టి చెక్) చేయుటకు వచ్చినప్పుడు తప్పకుండా ప్రతీ వినియోగదారుడు వారికి సహకరించి మీ రిజిస్టర్ సెల్‌కు వచ్చిన ఓటిపి చెప్పి అతనితో భద్రత తనిఖీ చేయించుకోవాలని ఇది పూర్తిగా ఉచితంగానే చేస్తారని పేర్కొన్నారు. మీరు వాడుతున్న గ్యాస్ పైప్ ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి మార్చుకోవాలని, అది హెచ్.పి. గ్యాస్ ఆఫీస్ నవభారత్‌లో మాత్రమే కొనుగోలు చేసినచో మీరు పైప్ మార్చుకున్నట్లుగా మీ వినియోగ దారు నెంబర్‌కు కంప్యూటర్‌లో అప్డేట్ చేయబడును. ఒకవేళ పైప్ వినియోగానికి పనికి రాకుండా ఉన్నా, దాని వినియోగ పీరియడ్ అయిపోయిన దానిని తీసి కొత్త సురక్ష పైప్ బిగించటం జరుగుతుందన్నారు. అది అప్పటినుండి 5 సంవత్సరముల వరకు పనిచేస్తుందని, వారు మీ వంట గదిలో ఏమి ఉండాలి, ఏవి ఉండకూడదో, గాలి వెలుతురూ సరిగా వస్తుందో లేదో, మీరు వాడుతున్న రెగ్యులేటర్, సురక్ష పైప్, స్టవ్ బాగుందా లేదా, మీరు వంట చేయుచున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, అలాగే అనుకోకుండా గ్యాస్ లీకై ఏమైనా ప్రమాదాలు జరిగితే మీరు ఎవరికీ ఫోన్ చెయ్యాలో అలాగే మీరు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియచేస్తారన్నారు. రెగ్యులేటర్ సరిగా పనిచేయకుంటే దానిని మీరు ఆఫీస్‌కు వచ్చి మార్చుకోవాలని, సురక్ష పైప్ కొత్తది బిగించినందుకు రూ.150/–లను చెల్లించాలని, కావునా మా సిబ్బంది వచ్చినప్పుడు వారికి సహకరించి వారు సూచించిన మార్పులు చేసుకొని ఏమి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఇలా చేయించుకున్న వారికి అనుకోకుండా గ్యాస్ లీకేజీ వల్ల ఏమైనా ప్రమాదాలు జరిగినచో చమురు సంస్థల నిభందనల ప్రకారం మీకు జరిగిన నష్టంనకు ఇన్సూరెన్స్ ద్వారా సహాయం లభించును. పైన తెలిపినవి 30.06.2024 లోగా చేయించుకోవాలని, ఒకవేళ మీరు ఇవి చేయించుకోకపోతే మీ ఇంటిలో ఏమైనా అనుకోకుండా ప్రమాదాలు జరిగిన, ఈ–కెవైసి చేయించు కొక పోయినా కేంద్ర ప్రభుత్వ రంగా సంస్థ అయిన హెచ్పిసిఎల్ తీసుకొను చర్యలకు హెచ్.పి. గ్యాస్ పౌరసరఫరాల సంస్థ పాల్వంచ ఎటువంటి బాధ్యత వహించదని పేర్కొన్నారు.

## బోర్ వెల్ మిషన్ సీజ్!

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఎటువంటి అనుమతులు లేకుండా బోరు వేస్తున్న బోర్వెల్ మిషిన్ని జిల్లా టాస్క్ ఫోర్స్ ఎఫ్ఆర్ఓ ప్రసాద్ పట్టుకొని సీజ్ చేసిన సంఘటన బుధవారం మండల కేంద్రంలో జరిగింది. వివరాలలోకి పోతే టేకులపల్లి మండల కేంద్రం గ్రామ పంచాయితీ పరిధిలో ఫారెస్టు భూమిలో అనుమతులు లేకుండా బోరు వేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా టాస్కోర్స్ ఎస్ఆర్వో ప్రసాద్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఏకాలనీ సమీపాన ఫారెస్టు భూమిలో ఓ వ్యక్తి ఆధ్వర్యంలో బోరు వేస్తున్న మిషిన్ను పట్టుకొని సీజ్ చేసి టేకులపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ తనిఖీలలో స్థానిక ఎస్ఆర్వో ముక్తార్ హుస్సేన్, టాస్క్ ఫోర్స్ ఎఫ్ఎస్వోలు కోటేశ్వరారవు, లక్ష్మీనారాయణ, స్థానిక ఎఫ్ఎస్వలు నాగేష్, శ్రీ నివాసులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య మహాసభ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజేత



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– ఆర్య వైశ్య మహాసభ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు దారా నగేష్, ప్రధాన కార్యదర్శి జూలూరు ఆనంద్ ల ఆధ్వర్యంలో చందా రామ మూర్తి చంద్రకళ దంపతుల 50వ వివాహ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం పేద కుటుంబానికి ఒక నెల నిత్యావసర సరుకులు, బియ్యం అందచేయ్యటం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు నరేంద్రుల రిషి కుమార్, డి ఎస్ ఎస్ వి ఎం కే బాబు (దార శ్రీనివాస్), దార రమేష్, మేడా గణేష్, కొదుమూరి సురేష్, కొయ్యాడ నగేష్, కూర శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు పెనుగొండ సదానందం మృతి

**–సంతాపం తెలిపిన టీయూడబ్ల్యూజె(టీజేఎఫ్) నాయకులు**



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం పట్టణ సీనియర్ పాత్రికేయుడు ,కరాటే మాస్టర్ పెనుగొండ సదానందం అనారోగ్య సమస్యలతో కొంత కాలంగా బాధపడుతున్నారు. చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం ప్రభుత్వ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న టీయూడబ్ల్యూజె, టీజేఎఫ్ నాయకులు ,కార్యకర్తలు తమ తీవ్ర సంతాపం సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## దశదినకర్మలకు హాజరైన జడ్పీటిసి శ్రీలత

బూర్గంపాడు, సూర్య (మేజర్న్యూస్) – ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య తండ్రి పుల్లయ్య దిశదిన కర్మలకు జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, రామ కొండారెడ్డి దంపతులు బుధవారం హాజరై మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలపల్లి ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి, పలువురు జడ్పీటీసీలు, ఎంపీపీలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com

# కోరం పుల్లయ్య దశదినకర్మలకు హాజరైన మంత్రి తుమ్మల

**–దశదిన కర్మలకు పెద్ద ఎత్తున తరలి వచ్చిన నియోజకవర్గ ప్రజలు.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్న్యూస్)– టేకులపల్లి మండలం కోయగూడెంలో ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య దశదిన కర్మలకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఇల్లందు నియోజకవర్గ ప్రజలు కోరం పుల్లయ్య దశదినకర్మలకు బుధవారం భారీ ఎత్తున వేలాదిమంది తరలివచ్చారు. ఇల్లందు నియోజకవర్గంలోని ఇల్లందు మండలం, పట్టణం, టేకులపల్లి, కామేపల్లి, మహబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం లోని గార్ల బయ్యారం మండల ప్రజలు శాసనసభ్యులు కోరం కనకయ్య పై అభిమానంతో అశేష ప్రజానీకం తండోపతండాలుగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలోమహబూబాబాద్



శాసన సభ్యులు భూక్య మురళి నాయక్ ,వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్, జిల్లా అధ్యక్షులు పువ్వాల్ల దుర్గ ప్రసాద్ ,జిన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి,కనగాల పేరయ్య ,మూల మధుకర్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కోరం పుల్లయ్య దశ దిన కర్మలకు భారీగా తరలిన ఇల్లందు మండల పట్టణ నాయకులు.



ఇల్లందు టౌన్,సూర్య( మేజర్ న్యూస్)– ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య దశదినకర్మలకు ఇల్లందు పట్టణ, మండల నాయకులు భారీ ఎత్తున హాజరయ్యారు. టేకులపల్లి మండలంలోని కోయగూడెం గ్రామంలోశాసనసభ్యులు కోరం కనకయ్య, వారి అన్నదమ్ములు కోరం సురేందర్, బంధుమిత్రులు బుధవారం నిర్వహించిన దశదినకర్మలకు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు రాజకీయ సీనియర్ నాయకులు ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మూల మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర టీపీసీసీ మాజీ సభ్యులు జానీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కనగాల పేరయ్య, మడుగు సాంబమూర్తి బొల్లి సూర్యం, చిల్ల శ్రీనివాస్, లక్ష్మీ అక్క, మున్సిపల్ కౌన్సిలర్ అంకపాక నవీన్ కుమార్, వార రవి, ఈశ్వర్ లక్ష్మి, ఈశ్వర్ గౌడ్, ప్రసాద్, అబ్దుల్ మన్నన్ మునాఫ్, సిరిమల్లె రాజు,తదితరులు భారిఎత్తున హాజరయ్యారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న తాండ్ర వినోద్ రావు



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) – అన్నపురెడ్డిపల్లి మండలం గుంపెన గ్రామపంచాయతీ శివారులో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామివారిని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయ వార్షికోత్సవం, స్వామి అమ్మవార్ల తిరు కళ్యాణంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాండ్ర వినోద్రావును ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సేవతో సత్కరించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వంట పార్టీ నాయకులు.. నల్లమోతు రఘుపతిరావు, మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య, భుఖ్య కుమారు, మోహన్ నాయక్, శ్రీనివాస్ నాయక్, తదితరు ముఖ్య నాయకులు ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న డిసిసిబి స్టాఫ్ అసిస్టెంట్ విక్రం బాబుకు ఘన సన్మానం

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు (డిసిసిబి) జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో స్టాఫ్ అసిస్టెంట్ గా మూడు సంవత్సరాలు గా పనిచేసి బుధవారం బదిలీపై కొత్తగూడెం వెళ్తున్న దాస్యం విక్రమ్ బాబు కస్టమర్స్ కు కావలసిన బ్యాంకు సేవలు అందిస్తూ సౌమ్యుడిగా పేరు తెచ్చుకున్నాడని జిల్లా డిసిసిబి డైరెక్టర్ జనగాం కోటేశ్వరరావు అన్నారు. విషెస్ తెలియజేస్తూ అక్కడి బ్యాంకులలో కూడా ఇదే విధంగా పనిచేస్తూ బ్యాంకు అభివృద్ధికి తగు సేవలు అందించాలని కోరుతూ బ్యాంకు సిబ్బంది డిసిసిబి డైరెక్టర్ జనగాం కోటేశ్వరరావు షాలువతో సత్కరించారు. సన్మానించిన వారిలో బ్యాంకు సిబ్బంది డిసిసిబి బ్యాంకు మేనేజర్ ఏ. లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ మేనేజర్ కే. నాగరాణి, ఎస్ రేష్మ, ప్రియాంక, లక్ష్మీలు ఉన్నారు. సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బ్యాంకు మేనేజర్కు డైరెక్టర్ జనగం కోటేశ్వరరావుకు సహచర సిబ్బందికి విక్రమ్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.



## దేశ ప్రజలు రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలనే ఆశయంతో ఉన్నారు

**–డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– భారతదేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలనే ఆశయంతో వున్నారని డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు పూర్తైన సందర్భంగా పాల్వంచ పట్టణానికి, మండలానికి చెందిన వందలాదిమంది కాంగ్రెస్, మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలు, మైనారిటీ నాయకులు బుధవారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహానికి వచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ దేశంలో, తెలంగాణా రాష్ట్రంలో అధిక స్థానాలు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి చేజిక్కించుకోనుందని సర్వేలు చెపుతున్నాయని, రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడం ఖాయం అని అన్నారు. రాష్ట్రంలో సుమారు 14 స్థానాలలో కాంగ్రెస్ విజయం సాధించనుందన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి సుమారు 3 లక్షల మెజారిటీతో గెలుపొందనున్నారని కొత్వాల తెలిపారు. ఈ ఎన్నికల్లో మిత్రపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలిపిన అన్ని వర్గాల ప్రజలకు, సిపిఐ, సిపిఎం, టిజేఎస్ పార్టీల నాయకులకు కొత్వాల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ జడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మైనారిటీ నాయకులు ఎస్ కే ఖాజామియా, ఎస్ఏ రెహ్మాన్, ఎస్ కే జానీమియా, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు హెచ్ మధు, కాంగ్రెస్ నాయకులు గంధం నర్సింహారావు, కాపర్తి వెంకటాచారి, శిరసాని రమణ, వజ్జల రాము, ఆర్ శ్రీను, ఎస్డి కరీం, ఎస్కే ఖాజా, ఎస్డి కరీం (డ్రైవర్), ఎస్కే సాదిక్, ఎస్కే రహీమ్, తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న కారు




మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)–అదుపుతప్పి చెట్టుకు కారు ఢీకొన్న సంఘటన భుధవారం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు నుండి బీటీపీఎస్ వెళ్తున్న కారు మరో వాహనాన్ని తప్పించబోయి సాంబాయిగూడెం గుట్ట వద్ద అదుపుతప్పి చెట్టును ఢీకొంది.ఏయిర్ బ్యాగ్ ఓపెన్ అవడంతో స్వల్ప గాయాలైనట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎమ్మెల్యేకోరం కనకయ్య తండ్రి పుల్లయ్య దశదినకర్మలకు హాజరైన ఎంపీపీ సుజాత

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య తండ్రి పుల్లయ్య ఇటీవల కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు.ఈక్రమంలో బుధవారం టేకులపల్లి మండలంలోని కోయగూడెం గ్రామంలో గలహోవారి నివాసంలో ఏర్పాటు చేసిన దశదినకర్మలకు అశ్వాపురం మండల ఎంపీపీ ముత్తినేని సుజాత హాజరై అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి షరీఫుద్దీన్,కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్,రావులపల్లి వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం

- కళ్యాణాన్ని తిలకించడానికి భారీగా తరలివచ్చిన భక్తులు.
- కళ్యాణ అనంతరం భక్తులందరికీ భారీ అన్నదాన కార్యక్రమం
- స్వామి అమ్మవార్లను దర్శించుకున్న బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు









చంద్రుగొండ ,సూర్య (మేజర్ న్యూస్) - చంద్రుగొండ, అన్నపరెడ్డిపల్లి, మండలాల సరిహద్దు మద్దుకూరు గ్రామ శివారులో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు, స్వామివారి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని రంగులు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాలకు చెందిన భక్తులే కాక పక్క రాష్ట్రానికి చెందిన భక్తులు కూడా పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. ఉదయం ఆలయంలో సుప్రభాత సేవ, ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, నిర్వహించారు. అనంతరం రాత్రి 9:15 నిమిషములలో స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ వారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు భారీ అన్నప్రసాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాంద్ర వినోద రావు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణం లో పాల్గొన్న ఆయన్ను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు మదవర్తి వెంకట నరసింహాచార్యులు, వరప్రసాద చార్యులు, ఆదివరాహ నరసింహచార్యులు, కోమల కృష్ణ సాయి, వెంకట నరసింహ అమోఘచార్యులు, ఆలయ చైర్మన్ నల్లమోతు రవికుమార్, కమిటీ సభ్యులు కోటగిరి మురళి, సన్నెపల్లి గోపాలరావు, శేషయ్య, ఆకారపు నాగేశ్వరరావు, రామాలయ దేవస్థానం చైర్మన్ నల్లమోతు సత్యనారాయణ, గ్రామ పెద్దలు నల్లమోతు ఆంజనేయులు, సుంద్రు విజయ్ నల్లమోతు నవీను, బోడం సత్యనారాయణ శర్మ, గోపాలకృష్ణ శర్మ, మాడే వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# శక్తి సదన్ కేంద్రంను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి




చుంచుపల్లి సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోపని విద్యానగర్ కాలనీలో ఉన్న శక్తి సదన్ కేంద్రం ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి బుధవారం సందర్శించారు. ఆపదలో ఉన్న మహిళలకు ఆశ్రయం, ఆహారం, దుస్తులు, వైద్యం, సంరక్షణ వంటి ప్రాథమిక అవసరాల కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని న్యాయమూర్తి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మహిళలు, బాలికలకు న్యాయ సహాయం మరియు మార్గదర్శకత్వం కల్పించి వారికి పూర్తి భరోసా కల్పించాలని న్యాయమూర్తి సూచించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి నిరాధారణకు గురిఅయిన బాలికల సమస్యలను తెలుసుకొని వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, న్యాయవాదులు పార్వతి, మెందు రాజమల్లు, శక్తి సదన్ నిర్వాహకులు ప్రభావతి, సఖి సెంటర్ అడ్మిన్ శుభశ్రీ, పారాలీగల్ వాలంటీర్ బి. రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ ఆఫీస్ క్యాంటీన్‌లో మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని పునఃప్రారంభించాలి

## - పి.మాధవనాయక్

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణి హెడ్ ఆఫీస్ ఉద్యోగుల కోసం కార్పోరేట్ హెడ్ ఆఫీస్ క్యాంటీన్‌లో మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని పునఃప్రారంభించాలని ఎబికెఎంఎస్, జెబిసిసిఐ కార్యదర్శి, సిపిఆర్ఎంఎస్-ఎన్ఈ సభ్యులు పి.మాధవనాయక్ కోరారు. బుధవారం సింగరేణి కాల్ మైన్స్ కార్మిక సంఘ్- బీఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి హెడ్ ఆఫీస్ క్యాంటీన్లో మధ్యాహ్నం భోజన సదుపాయం పున:ప్రారంభించాలని కోరుతూ డైరెక్టర్-పాకి మెమోరాండంను జిఎం వెల్ఫేర్ ద్వారా సమర్పించారు. ఈ సందర్భంగా పి.మాధవనాయక్ మాట్లాడుతూ కొత్తగూడెంలోనీ సింగరేణి కార్పొరేట్ హెడ్ ఆఫీస్ క్యాంటీన్‌లో గతంలో అల్పాహారంతోపాటు మధ్యాహ్నము భోజనము సరఫరా చేసేవారు. కోవిడ్-19 మహమ్మారి కారణంగా, కోవిడ్ ప్రోటోకాల్‌లను అనుసరించి క్యాంటీన్ మూసివేయబడిందని, కోవిడ్ మహమ్మారి నుండి సాధారణ పరిస్థితులు వచ్చిన తర్వాత హెడ్ ఆఫీస్ యందు క్యాంటీన్ సదుపాయము ఏర్పాటు చేశారు. ఓపెన్ కాస్ట్ బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కార్మికులకు మధ్యాహ్న భోజనం తిరిగి ప్రారంభించారు. అదేవిధంగా సింగరేణి హెడ్ ఆఫీస్ కార్పొరేట్ నందు మధ్యాహ్నం భోజన సదుపాయము వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీవి.కృష్ణారెడ్డి, కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు, సహ కార్యదర్శులు సుందర్‌రామ్‌సింగ్, బిఎంఎస్ సీనియర్ నాయకులు పిల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ను ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు

- చందాలు దందాలు చేసేవారు పెత్తనం చేస్తున్నారు
- పార్టీ పునఃనిర్మాణం కోసం ప్రణాళిక చేస్తా
- స్థానిక సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తా
- టీపీసీసీ సభ్యులు, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జె.బి.శౌరి



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - పట్టణ పరిధిలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ సభ్యులు, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జె.బి.శౌరి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శౌరి మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా సహకరించారని వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంలో నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని భవిష్యత్ లో ఇది పలు ఇబ్బందికర పరిస్థితులకు దారి తీస్తుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుతో సీపీఐ అభ్యర్థికి 27 వేల మెజారిటీ వచ్చిన విషయం అందరికి తెలుసని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి కొత్తగూడెం నియోజకవర్గంలో 60 వేల మెజారిటీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను పొట్టు పొట్టుగా తిట్టిన వారందరు నేడు మళ్ళీ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన తమ ఆధిపత్యాన్ని చెలాయించే పరిస్థితి నెలకొందని ఇది సరైన పద్దతి కాదన్నారు. పార్టీ అధిష్టానం కూడ నిజమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు. పార్టీ జెండాను పట్టుకుని మోసిన, పార్టీ అభివృద్ధి కోసం కష్ట పడ్డ వారి మనుగడకు ముప్పు ఏర్పడిందని, కొంతమంది దగా కోరులు, బ్రోకర్ గాళ్ళు తమ వ్యాపారాల కోసం పార్టీలో చేరి అసలైన కాంగ్రెస్ వాదులపై పెత్తనం చెలాయిస్తున్నారన్నారు. కాంగ్రెస్ వాదుల మనోభావాలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్ళి వారికి న్యాయం చేస్తామని శౌరి హామీ ఇచ్చారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం, ఇసుక, మద్యం దందా చేసేవారు తమ స్వప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరారని కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ పునఃనిర్మాణం కోసం కష్టపడతానన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, ఓబిసి టౌన్ అధ్యక్షుడు జయప్రకాష్, కొత్తగూడెం టౌన్ యోజన కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ ఉస్మాన్, జిల్లా మహిళా నాయకురాలు షబానా, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఏలూరు రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం 16 మే 2024

# నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

**-విద్యుత్ సరఫరా పునరుద్ధరణ**

**-విద్యుత్ శాఖ స్టేట్ ఇంజనీర్ రవికుమార్**



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- మండల పరిధి లోని గోల్ తండా పాతర్లపాడు ఎస్సీ కాలనీ గోపాయిగూడెం జోగులపాడు ఆయా గ్రామాల్లో మంగళవారం వీసిన ఈదురు పెనుగాలుల తో కూడిన అకాల వర్షం కురవడం తో చాలాచోట్ల భారీ వృక్షాలు, కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడ్డాయి. దీంతో గోపాయిగూడెం పాతర్లపాడు గోల్ తండా గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. బుధవారం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రవికుమార్ తమ సిబ్బందితో హుటాహుటిన అక్కడికి చేరుకొని విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనుల్లో నిమగ్నమయ్యారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసి ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయడం తో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**-కార్యక్రమంలో పాల్గొన్న మాధాపురం హైస్కూల్ (1997-2002) బ్యాచ్ విద్యార్థులు....**







సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని మాధాపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 1997-2002 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1997-2002 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమరు చేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. సుమారు 22 సంవత్సరాల తర్వాత ఈ పాఠశాలలో తమ విద్యార్థులను తోటి ఉపాధ్యాయులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో.ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు కొత్తపల్లి కిరణ్, చల్లా జగన్నాథం, పడిశాల మధుసూదన్ రావు, కందుల మోహన్ రెడ్డి,యరబోలు శ్రీనివాస్ రెడ్డి, తంగేళ్ళ ఉపేందర్, వందనపు కిరణ్, బింగి అంబేద్కర్, కేతిరెడ్డి గీత, యరబోలు కృష్ణవేణి, కవిత, బాణాల విజయలక్ష్మి, తరితరులు పాల్గొన్నారు

# సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయటం నాజీవిత లక్ష్యం

**-త్వరలోనే అది నెరవేరబోతుంది**

**-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**





**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**

సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి,రైతులకు సాగునీరు అందించటమే తన జీవిత లక్ష్యం అని,ఆ కల కూడా త్వరలోనే నెరవేరుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఏన్కూరు సీతారామ లింక్ కెనాల్ ను సందర్శించారు. లింకు కెనాల్ పనులను పరిశీలించారు.త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ...భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు సమీపంలో టన్నెల్ పూర్తయి,పాలేరు రిజర్వాయర్ లో కలిపితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 లక్షల ఎకరాల భూమి సాగులోకి వస్తుందని తెలిపారు. గోదావరి జలాలు వాడుకున్న మొట్టమొదటి ప్రాజెక్టు అవుతుందని అన్నారు. త్వరలోనే సీతారామ ప్రాజెక్టు పనులు పూర్తయి తన జీవిత ఆశయం,కల నెరవేరుతోందని సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రాజెక్టు నిర్మాణానికి భూములు ఇచ్చి సహకరించిన రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మెయిన్ కెనాల్ పనులు నాలుగు పంప్ హౌస్ లతో పాటు దాదాపుగా అన్ని పనులు పూర్తి అయ్యాయని,పంపు హౌస్ ల ద్వారా లింక్ కాల్వలను సాగర్ కెనాల్ లో కలిపి రైతులకు నీరు అందించడం మొదటి ప్రతిపాదన, ఈ ప్రతిపాదన ద్వారా నాగార్జునసాగర్ కాలువలో కలిపే ఏన్కూరు లింకు కెనాల్ పూర్తయితే ఈ ఏడాదే వైరా ప్రాజెక్టు కింద భూములు సాగులోకి వస్తాయని తెలిపారు.గత ఏడాది లాగా కృష్ణకు నీళ్లు రాకపోయినా గోదావరి జలాలతో కృష్ణ ఆయకట్టును పండించుకోవచ్చునని సూచించారు. అదేవిధంగా వైరా ప్రాజెక్టు కింద తాగునీరు కొరత లేకుండా పోతుందన్నారు.సాగర్ జలాలు రాకపోయినా వైరా,మధిర నియోజకవర్గాలతో పాటు,సత్తుపల్లి లంకాసాగర్ ప్రాజెక్టుకు నీళ్లు తీసుకుపోయే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, జిల్లా పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు,తుమ్మల ముఖ్య అనుచరుడు గుత్తా వెంటేశ్వరరావు,మండల పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్,ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్,మండల నాయకులు మేడికొండూరు ప్రసాద్,మేడ ధర్మారావు,కొనకంచి రామకృష్ణ, వాసిరెడ్డి నాగేశ్వరరావు,స్వర్ణ ప్రహ్లాదరావు,చందమామ నరసింహారావు,ముక్తి వెంకటేశ్వర్లు,నల్లమల శివకుమార్,ఆది నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సత్వరమే నష్టపరిహారం చెల్లించాలి

**- మంత్రి తుమ్మలకు వినతిపత్రం**

**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**



ఏన్కూరు మండలంలోని హిమంనగర్ నుండి ఏన్కూరు యన్ ఏస్ పి కాల్వ వరకు జరుగుతున్న సీతారామ ప్రాజెక్ట్ లింక్ కెనాల్ కాల్వ పనులను పరిశీలించడానికి ఏన్కురు వచ్చిన వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావునీ కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ మంత్రితో మాట్లాడుతూ ఈ కాల్వ క్రింద భూములు కోల్పోయిన రైతులకు మార్కెట్ ధరలకు అనుగుణంగా ఒక ఏకరనికి 30లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని కోరారు.ఈ కాల్వ క్రింద భూములు కోల్పోయిన రైతుల వివరాలు, ఎంత భూములు కోల్పోతున్నారు అనే వివరాలు ఇంకా అధికారులు ప్రకటించకుండా,పనులు జరగడం తో రైతుల్లో ఆందోళన నెలకొన్నదని మంత్రి తెలియజేశారు.స్పందించిన మంత్రి రైతులందరికీ న్యాయం చేస్తామని ఇచ్చారు.ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా సమితి సభ్యులు అమరనేని వీరభద్రమ్,సీనియర్ నాయకులు మేడ భూషయ్య, ఏఐటియుసి జిల్లా నాయకులు మంకెన కృష్ణ,రైతు నాయకులు తాళ్లూరి రమణ,భూములు కోల్పోతున్న రైతులు పాల్గన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

**-ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త కంకణం కట్టుకోవాలి**

**-మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపుకు సహకరించాలి**

**-పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్**

**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**



ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి,గత ప్రభుత్వంలో జరిగిన అరాచకలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి, ఖమ్మం నల్గొండ వరంగల్,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని. దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త సైనికుల పనిచేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓట్లు వేసే విధంగా సహకరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు భూక్యా సురేష్ నాయక్ పిలుపునిచ్చారు.

# ఘనంగా పసుపులేటి జన్మదిన వేడుకలు

## -కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే దంపతులు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మే (15).**

: మండల పరిధి కిష్టయ్య బంజరు గ్రామానికి చెందిన ఎమ్మెల్యే దంపతుల ప్రధాన అనుచరులు పసుపులేటి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ల అద్వర్యంలో బుధవారం వారి క్యాంప్ కార్యాలయంలో జరుపుకున్నారు. అనంతరం మట్టా దంపతులు బారీ కేక్ కట్ చేసి శ్రీనివాస్ కు నోరు తీపి చేశారు. అందులో భాగంగా వారు మాట్లాడుతూ, శ్రీనివాస్ ను ఇటువంటి జన్మదిన వేడుకలను జీవితంలో మరెన్నో జరుపుకోవాలని, కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, మట్టా దంపతులు శ్రీనివాస్ కు తెలిపారు. అనంతరం ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మట్టా దంపతులు,తండు రాములు, తోట సుబ్బారావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, జంగం నరసింహారావు, దూనబోయిన గోపాలరావు,భూక్యా బాలకృష్ణ, నవీన్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన కారు : ఇద్దరు దంపతుల మృతి

## -మరో ఇద్దరికి తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి విషమం

## -పెట్రోల్ పైప్ పగలడంతో మంటలు వ్యాపించి కారు దగ్ధం

## -ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలు ఆర్పివేత





**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

మండల పరిధిలోని బోనకల్ - ఖమ్మం ప్రధాన రహదారిలోని ముష్టికుంట్ల గ్రామ సమీపంలో బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వృద్ధ దంపతులు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకెళితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గంపలగూడెం మండలం, పెనుగోలను గ్రామానికి చెందిన కొత్తూరు సూర్యనారాయణ డిగ్రీ కళాశాల అధ్యాపకుడిగా పలు చోట్ల పనిచేసి మధిరలో స్థిరపడ్డాడు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చిన్న కుమారుడు మధిరలో మిగతా ఇద్దరు కుమారులు ఖమ్మంలో నివాసం ఉంటున్నారు. మధిరలోని చిన్న కుమారుడి ఇంటి నుండి మనవడు అనిల్ తాతయ్య, నాయనమ్మ తో పాటు కేర్ టేకర్ నాగరాజుతో కలిసి కారులో ఖమ్మం బయలుదేరారు. ఈ క్రమంలో ముష్టికుంట్ల గ్రామ సమీపంలో కారు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టును బలంగా ఢీ కొట్టింది. కారు వెనుక సీట్లో కూర్చున్న ఇద్దరు వృద్ధ దంపతులు కొత్తూరు సూర్యనారాయణ (92), రుక్మిణి (85) లు అక్కడికక్కడే మృతి చెందారు. మనుమడు అనిల్, కేర్ టేకర్ నాగరాజు లు తీవ్ర గాయాలతో కారులో ఇరుక్కుపోగా స్థానికులు, 108





సిబ్బంది కాలసాని వెంకట్రావు, రామకృష్ణ లు అతి కష్టం మీద బయటకు లాగారు. మృతదేహాలను పొలంలో ఉంచి, తీవ్రంగా గాయపడ్డ ఇద్దరినీ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో ఒకరి విషమంగా ఉన్నట్లు సమాచారం తెలుస్తోంది. ప్రమాదం జరిగిన కొద్దిసేపటికే కారులో పెట్రోలు పైపు పగలడంతో మంటలు పెద్ద ఎత్తున వ్యాపించడంతో కారు పూర్తిగా దగ్ధమైంది. మంటలు పొలాల పక్కన ఉన్న చెట్లకు అంటుకోవడంతో ప్రజలు భయాందోళనకు లోనయ్యారు. పోలీసుల ద్వారా సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను ఆర్పి వేశారు. మధిర సిఐ మధు, బోనకల్ ఎస్ఐ మధుబాబు లు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృత దేహాలను మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు విద్యుత్‌కు అంతరాయం

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

నేడు ది: 16.05.24 ఉదయం 9 నుండి 12 వరకు సత్తుపల్లి 33/11కేవీ సబ్ స్టేషన్ మెయింటినెన్స్ నిమిత్తం లైన్ క్లియరెన్స్ తీసుకోబడినదని, సతుపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని ఫీడర్ లలోని సత్తుపల్లి టౌన్1,సత్తుపల్లి టౌన్ 2 , సత్తుపల్లి టౌన్3, కిష్టారం,కాకర్లపల్లి ,ఏ.జి.ఎల్ ఫీడర్ సప్లైలకు అంతరాయం కలుగునని. వినియోగదారులు సహకరించాలని ఏ ఈ శరత్ కోరారు.



# రాయల శేషగిరి రావు మృతికి సంతాపం..





**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం మాజీ డీసీఎంసీ చైర్మన్ రాయల శేషగిరి రావు బుధవారం హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ లో మరణించగా వారి భౌతిక కాయానికి ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, కొండబాల కోటేశ్వరరావు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య నివా ళులు అర్పించారు.రాయల మరణం బాధా కరమని వారితో ఉన్న సన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# రాయల మృతికి బండి సంతాపం



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

మాజీ డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు హైద్రాబాద్ లోని ఆసుం త్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు.రాయల మృతి పట్ల బి.ఆర్.ఎస్ నాయకులు,రాజ్యసభ సభ్యు లు బండి పార్థసారథి రెడ్డి సంతాపం ప్రకటించారు. ఖమ్మం జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ గా, తల్లాడ మాజీ ఎంపీపీగా పని చేసిన రాయల శేషగిరిరావు మరణం తనను ఎంతో కలచి వేసిందన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

# ఎన్.సి.సి పాస్టర్ ఫెలోషిప్ సమావేశం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

ఎన్.సి.సి పెనుబల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ మీటింగ్ కార్యక్రమం బుధవారంనిర్వహించారు. పెనుబల్లి మండలం పెనుబల్లి రక్షణ శృంగం ప్రార్థనా మందిరం రెవరెండ్ బీరెల్లి వరప్రసాద్ అయ్యావారి ఆధ్వర్యంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ పెనుబల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దైవజనులు అందరూ పాల్గొని దేశం కొరకు, రాష్ట్రం కొరకు, దేశాన్ని పరిపాలించబోయే మంచి నాయకులు కొరకు, అధికారుల కొరకు ప్రార్థించారు. ఈ సందర్భంగా దైవజనులు మొండితోక సంసోను, వాక్య సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో సుధీర్, రాకడ రాజా, ప్రశాంత్, ఏసుబాబు, క్రిస్టఫర్, వేణుగోపాల్, జాను, మహిమాకర్ తేజ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిస్టర్ గా 50 సంవత్సరాలు గోల్డెన్ జూబ్లీ జరుపుకున్న

**– మొదటి సిస్టర్ (నన్) మేడికొండ. మరియమ్మ**

**–ఖమ్మం కరుణగిరి లో ప్రత్యేక గోల్డెన్ జూబ్లీ మహోత్సవం**

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

మే 15 ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా, మధిర మండలం, బయ్యారం గ్రామానికి చెందిన మేడికొండ మరియమ్మ 50 సంవత్సరాలు గా కతోలిక క్రైస్తవ సంఘ ఎఫ్ఎంఎం సంస్థలో చేరి వివిధ రాష్ట్రాలలో పేదలకు విద్య వైద్య సేవలు క్రీస్తు బోధలు అందిస్తూ ఇప్పటికి 50 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మం కరుణగిరిలో ఘనంగా కృతజ్ఞత అభినందన ప్రత్యేక ప్రార్ధనలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా కర్నూలు బిషప్ గోరంట్ల జొనేస్, నల్గొండ మాజీ బిషప్ గోవిందు జోజి, ఖమ్మం నూతన బిషప్ సగిలి .ప్రకాష్ గార్ల ప్రత్యేక పూజ ప్రార్ధన నిర్వహించారు. ఈ సందర్భంగా వారి గురించి ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. వివిధ చర్చి ఫాదర్లు మట కన్యలు, బంధువులు మిత్రులు వివిధ ప్రదేశాల నుంచి హాజరై అభినందనలు తెలియజేసినారు.ప్రాముఖ్యముగా వీరి సహోదరులు ఇద్దరు ఫాదర్ లు గా ఉన్నారు. రెవరెండ్ ఫాదర్ ఫ్రాన్సిస్, స్లీవప్ప ,చర్చి ఫాదర్ లగా ఖమ్మంలో విశేష సేవలను నిర్వహిస్తూ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ కనపర్తి ప్రకాష్, కరుణగిరి డైరెక్టర్ ఫాదర్





మ్యాథ్యూ వరప్రసాద రాజు, ఫాదర్ సుధాకర్, ఫాదర్ విజయ్, ఫాదర్ లాజర్, ఫాదర్ ఏలియాస్, ఫాదర్ గోవా శౌరి తదితర ఫాదర్లు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ డీసీఎంఎస్ చైర్మన్ రాయల మృతి

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:–**



రాజకీయ దురంధరుడు, బహుభాష ప్రజ్ఞశాలి మాజీ డిసిఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరి గత నెల రోజులుగా కాలేయ సమస్యతో బాధపడుతూ సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ బుధవారం తుది శ్వాస విడిచారు.రాయల తన రాజకీయ ప్రస్థానంలో అనేక పదవులను అనుభవించాడు.మండలంలో ని తొలి ఎంపీపీగా,గంగిదేవిపాడు సొసైటీ మాజీ చైర్మన్గా,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గా వివిధ హొదాలలోని,వివిధ పార్టీలోనే జిల్లా స్థాయి నాయకులుగా పనిచేసి నిత్యం ప్రజలతో సంబంధాలు కలిగి ఉండేవాడు. నందమూరి తారక రామారావు నుంచి నేటి ముఖ్యమంత్రి వరకు తనను పేరు పెట్టి పిలిచే స్థాయికి ఎదిగిన సీనియర్ నాయకుడు రాయల.రాయల అకాల మరణ వార్త తెలుసుకున్న రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథి రెడ్డి, జడ్పీ చైర్మన్ కమల్ రాజు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్, సత్తుపల్లి మాజీ



ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య,కొండబాల కోటేశ్వరరావు లు హైదరాబాదులోని యశోద హాస్పిటల్ కి చేరుకొని రాయల శేషగిరిరావు పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.సత్తుపల్లి నియోజకవర్గం లో శాసనసభ ఎన్నికలలో రాజకీయ హేమ హేమీలకు సైతం సాధ్యం కానీ హ్యాట్రిక్ విజయం సండ్ర వెంకట వీరయ్యకు దక్కడంలో రాయల శేషగిరిది ప్రముఖ పాత్రను పోషించాడు.జిల్లా రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకమైన సైలిని ఏర్పరచుకున్న రాయల వెంకట శేషగిరిరావు హటాత్ మరణంతో మండల ప్రజలు ద్రిగ్భాంతికి లోనయ్యారు.

# అవశేషాలు కాల్చకండి.. ఏ డి ఏ కరుణశ్రీ

**కొణిజర్ల,సూర్య (మేజర్ న్యూస్)**

వరి, మొక్కజొన్న, ప్రత్తి,మిరప పంట పూర్తి అయిన తరువాత పంట అవశేషాలను కాల్చ వద్దని వైరా ఏ డి ఏ కరుణ శ్రీ అన్నారు.రాబోవు వర్షాకాల సీజన్ సమయం ముందు రైతులకు అవగాహన కార్యక్రమాన్ని మల్లుపల్లి గ్రామ%శీ%లో బుధవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు పంట పూర్తి అయిన తరువాత పంట అవశేషాలు కాల్చటం వలన పొలాలు శుభ్రంగా ఉంటాయని అనుకుంటారు కానీ పంట అవశేషాలు కాల్చటం వలన భూమి పోరాల్లో వున్నా ఉపయోగ పడే సుష్మ జీవులు చని పోతాయి దీని వలన హాని చేసే సూక్ష్మ జీవులు ఎక్కువగా పెరుగుతాయి నష్టం వాటిల్లుతుందని పంటవేసిన తరువాత వేరు కుళ్ళడు,నారు కుళ్ళడు వస్తుంది, పంట అంతా చని పోతుంది, వాణిజ్య పంట అయిన మిరప వేసిన రైతులు గత రెండు సంవత్సరాలుగా వేరు కుళ్ళడు, నారు కుళ్ళడు వచ్చి పంట విపరీతంగా చని పోవటం జరిగింది, మరియు పంట అవశేషాలు కాల్చటం వలన భూమి భౌతిక స్థితి మార్పు వస్తుంది, భూమి మీద హాని చేసి సూక్ష్మ జీవులు పెరిగి వేసిన ఎరువులు కూడా పంట సరిగా తీసుకోక దిగుబడులు తగ్గుతాయి, పెట్టు బడులు పెరుగుతాయి, మరియు పంట అవశేషాలు కాల్చటం వలన వలన భీమి లో కార్బన్ శాంతం తగ్గుతుంది పేర్కొన్నారు. అవశేషాలు కాల్చకుండా భూమిలో కలయ దున్నటం వలన భూమి లో కార్బన్ శాంతం పేరటమే కాకా, భూమిలో నత్రజని శాంతం



పెరుగుతుంది, భూమి రోగ నిరోధక శక్తి పెరుగుతుంది, పెట్టుబడి తగ్గుతుంది,రైతులు అందరూ పంట అవశేషాలు కాల్చకుండా కలయ దున్నీ వాతావరణం కాలుషమ్ తగించాలి అని కోరుతున్నాము. మండల వ్యవసాయాధికారి.బాలాజీ మాట్లాడుతూ..అవశేషాలు కాల్చటం వల్ల దాని నుండి వచ్చే పొగ వాతావరణం కాలుషం పెరిగి పోవటం వలన వూపిరితిత్తులోకి కాలుష్యం చేరుతుందని గుండె జబ్బులాంటివి వస్తాయని కనుక కోయ కాళ్ళను కాల్చ వద్దని రైతులను కోరారు. కుమార్ రాజా మరియు రైతులు,మాజీ సర్పంచ్ రాయల.నాగేశ్వరావు పాల్గున్నారు.

# నిత్యా వసరసరుకులు పంపిణి




**వైరా.సూర్యమేజర్ న్యూస్::–**

ఆకలితో అలమటించే వారికి ఎటు వంటి ఆదరణ లేక నిరాదంణకు గురి అవుతూ కుటుంబ సభ్యులు ఎవరూ లేక వృద్ధాప్య జీవితాన్ని గడుపుతున్న వారికి లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక దేవి జ్యువెలరీ షాప్ వద్ద మిట్టపల్లి నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా కేవలం ప్రభుత్వం నుంచి వచ్చే పెన్షన్ ద్వారా మాత్రమే జీవిస్తున్న అనాధ వృద్ధ మహిళలకు నిత్యవసర సరుకులు అందజేస్తూ ఆయన మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, కొమిరిశెట్టి శ్రీధర్, చింతోజు నాగేశ్వరరావు, రాయపూడి నారాయణ ,కట్ల సురేష్, కొల్లా రాంబాబు, వనమా వెంకటేష్, తదితరులు పాల్గొని మిట్టపల్లి నాగేశ్వరరావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు.

# శేషగిరి రావు మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ సంతాపం..

**ఖమ్మం సూర్యమేజర్ న్యూస్::–**



ఖమ్మం మాజీ డీసియంయస్ చైర్మన్ రాయల శేషగిరి రావు మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బుధవారం ఒక ప్రకటన ద్వారా సంతాపం వ్యక్తం చేశారు.వారి మరణం బాధాకరమని వారితో ఉన్న సాన్నిహిత్యాన్ని పువ్వాడ గుర్తు చేసుకున్నారు.వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్ధించారు.

# డీసీఎంఎస్ మాజీ చైర్మన్ మృతికి నామ నాగేశ్వరరావు సంతాపం

**– శేషగిరిరావు మృతి పార్టీకి తీరని లోటు : నామ**



**ఖమ్మం, మే 15 :సూర్యమేజర్ న్యూస్::–**

ఖమ్మం జిల్లా బి.ఆర్. ఎస్. పార్టీ సీనియర్ నాయకులు, తల్లాడ మండల తొలి ఎంపీపి, ఖమ్మం జిల్లా మాజీ డీసిఎంఎస్ చైర్మన్, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం కృషి చేసిన రాయల వెంకట శేషగిరిరావు అకాల మరణం పట్ల ఖమ్మం ఎం.పి, బి. ఆర్. ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకులు నామ నాగేశ్వర రావు బుధవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. గత 20 సంవత్సరాలుగా తనతో ఉన్న రాజకీయ అనుబందాన్ని గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు కూడా తనతో కలిసి చేసిన ప్రయాణాన్ని నామ గుర్తు చేసుకుంటూ వారు ఎప్పుడూ రైతాంగ సమస్యల గురించే ఆలోచించే వారన్నారు. ఒక మంచి నాయకున్ని కోల్పోవడం పార్టీకి తీరని లోటన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## చింతకాని మండలంలో మల్లు నందిని విక్రమార్క పర్యటన....

### -పలువురుకి పరామర్శ, నివాళులు





**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు సతీమణి,అమ్మా ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్క చింతకాని మండలం లో పర్యటించారు. మండలం పరిధిలోని తిమ్మినేని పాలెం గ్రామ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ నభి సతీమణి సమీనా అనారోగ్యంతో ఉండగా ఇంటికి వెళ్లి ఆమె ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకోలుకొని ఆకాంక్షించారు... అనంతరం నాగులవంచ గ్రామానికి చెందిన అంబటి శాంతయ్య తండ్రి ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు అంబటి వెంకటయ్య దశ దిన కర్మలో పాల్గొని మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు స్వతంత్ర సమరయోధుని మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కాంగ్రెస్ మహిళ నాయకురాలు దొబ్బల సౌజన్య చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిలారి మనోహర్ బాబు కొప్పుల గోవిందరావు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## మధిర కోర్టును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా జడ్జ్

### – సబ్ కోర్టు నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** మధిర జూనియర్ సివిల్ కోర్టును గురువారం ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా మధిర జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్ రెడ్డి, బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పుష్ప గుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం పాత కోర్టు భవన స్థలము నందు కొత్తగా నిర్మించబోయే సబ్ కోర్టు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ కొత్త కోర్టుకు త్వరలోనే నిధులు విడుదల చేసి నిర్మాణ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు భోజట్ల పుల్లారావు తోపాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

## స్ట్రాంగ్ రూం ల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు

### -రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్






**ఖమ్మం, సూర్య బ్యూరో మే 15:**

స్ట్రాంగ్ రూం ల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం రిటర్నింగ్ అధికారి, ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూం లను సందర్శించి, భద్రతను పరిశీలించారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూం లను పరిశీలించి, విధుల్లో ఉన్న సాయుధ బలగాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూం ల వద్ద ఏర్పాటు చేసిన లైట్లు 24 గంటలు ఆన్ లో ఉంచాలన్నారు. స్ట్రాంగ్ రూం సిసి కెమెరాల వ్యూ కోసం ఏర్పాటుచేసిన ఎల్ఇడి తెరలను పరిశీలించి, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్ట్రాంగ్ రూం ల పరిశీలనకు ఎంట్రీ పాస్ ఉన్న అభ్యర్థులు, ఏజెంట్లకు అనుమతించాలని ఆయన తెలిపారు. కౌంటింగ్ రూం ల ఏర్పాటు పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నిరంతరం అప్రమత్తంగా వుంటూ, భద్రతా చర్యలు చేపట్టాలని రిటర్నింగ్ అధికారి అన్నారు. ఈ సందర్భంగా శిక్షణ ఐపీఎస్ పి. మౌనిక, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి ప్రసాదరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు ఉన్నారు.

## మాట్లాడుకుందాం రండి...!

**- నాలుగురోజుల పాటు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన**

**- ఒక్కో రోజు ఒక్కో మండలంలో..., - 17న ఖమ్మం రూరల్, 18న నేలకొండపల్లి**

**- 19న తిరుమలాయపాలెం, 20న కూసుమంచి**

**- ఆయా మండలాల్లోని ప్రతి గ్రామంలో 20నిమిషాల పాటు సమావేశం**

**- ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు పొంగులేటి సరికొత్త పంథా**

**ఖమ్మం :సూర్య బ్యూరో**

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సరికొత్త పంథాకు శ్రీకారం చుట్టారు. క్యాంపు కార్యాలయానికి బాధితులను రప్పించుకునే అవసరం లేకుండా పాలేరు నియోజకవర్గ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకునేందుకు ఆయా గ్రామాల్లో పర్యటించనున్నారు. తొలి విడతలో ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు వరుసగా నాలుగు రోజుల పాటు పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఎంపిక చేసిన పలు గ్రామాల్లో పర్యటించేలా ప్రణాళిక రూపొందించుకున్నారు. 17న ఖమ్మం రూరల్, 18న నేలకొండపల్లి, 19న తిరుమలాయపాలెం, 20న కూసుమంచి మండలాల్లో ఆయన పర్యటన సాగనుంది.

**ప్రజల వద్దకే పాలన అనే రీతిలోనే..**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి ప్రజల వద్దకే పాలన అందిస్తామని, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ బాధితులు తిరగాల్సిన అవసరం లేదని చెబుతూ వస్తోంది. ఇదే తరహాలో మంత్రి పొంగులేటి సైతం తనను ఎమ్మెల్యేగా గెలిపించి శాసనసభకు పంపించిన పాలేరు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోవడానికి ప్రజల వద్దకు వెళ్లేలా నిర్ణయం తీసుకున్నారు. నేరుగా కలిసి.. వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తెలుసుకుని వీలైతే అక్కడికక్కడే పరిష్కారం చూపేలా ప్రణాళిక రూపొందించుకున్నారు.



ఫైల్ ఫోటో



**ఒక్కో గ్రామంలో ఇరవై నిమిషాలు...**

నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు మండలాలు ఉండగా ఒక్కో మండలంలో ముప్పైకి పైగా గ్రామాలున్నాయి. కాగా వాటిలో తొలి విడత లో ప్రతి మండలంలో 15 నుంచి 18 గ్రామా ల్లో పర్యటించనున్నారు. ఉదయం అల్పా హారం, మధ్యాహ్న భోజనం సైతం స్థానిక ప్రజలతో కలిసి చేసేలా కసరత్తు జరుగుతోంది. ఒక్కో గ్రామంలో ఇరవై నిమిషాల పాటు సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఆ సమావేశంలోనే బాధితుల నుంచి వినతులను స్వీకరించి, సత్వర పరిష్కారం చూపే ప్రయత్నం చేయనున్నారు.